# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 15 ఆదివారం 25- 8-2024 పేజీలు : 4 వెల రూ.- 3




## దేశవ్యాప్తంగా సైబర్ నేరాలతో దోపిడీ

- 36మంది సైబర్ క్రిమినల్స్ పట్టివేత
- ప్రత్యేక ఆపరేసన్ ద్వారా గుజరాత్‌లో అరెస్ట్
- హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్24 **మనవెలుగు**

దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల నుంచి కోట్లు కొల్లగొట్టిన 36మంది సైబర్ క్రిమినల్స్‌ని అరెస్టు చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏడు బృందాలుగా విడిపోయిన సైబర్ క్రైమ్ పోలీసులు.. నిందితులను ప్రత్యేక ఆపరేషన్ ద్వారా గుజరాత్‌లో అరెస్టు

- మిగతా 2లో పేజీలో



# చెరువులోనే ఎన్ కన్వెన్షన్ నిర్మాణం

మిగతా 2లో

- నిర్మాణానికి జిహెచ్ఎంసి అనుమతి లేదు
- స్టే ఉన్నట్లు బుకాయిస్తున్నారు
- ఇంతకాలం మేనేజ్ చేస్తూ వచ్చారు
- క్రమబద్ధీకరణ యత్నాలను అడ్డుకున్న అధికారులు
- కూల్చివేతపై స్పందించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్,ఆగస్ట్24 **మనవెలుగు**

మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై హైడ్రా స్పందిం చింది. చట్ట ప్రకారమే ఎన్ కన్వెన్షన్‌లోని కట్టడాలను కూల్చివేశామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్‌పై ఎలాంటి స్టే లేదని.. హైకోర్టులో స్టే ఇచ్చినట్టుగా చెప్తుంది పూర్తిగా అవాస్తవమ న్నారు. ఎఫ్టీఎల్‌లో కట్టడాలు ఉన్నందునే కూల్చి వేయడం జరిగిందన్నారు. చెరువుని పూర్తిగా కబ్జా చేసి

## మెడ్‌టెక్ మరో ఘనత..

దేశీయంగా తొలిసారి మంకీపాక్స్ ఆర్టీ-పీసీఆర్ కిట్ తయారీ




## ఏపీ నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు ఇప్పించండి




## మహిళలను గౌరవించాలని విచారణకు వచ్చా కేటీఆర్




## నిర్దుష్ట ప్రదేశాల్లోనే గణేశ్ మండపాలు

- స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు
- వివరాలను పోలీసు శాఖకు అందచేయాలి
- కోర్టు ఆదేశాల మేరకు నడుచుకోవాలి
- గణెశ్ ఉత్సవాల సమన్వయ సమితి సమావేశంలో సిపి



హైదరాబాద్,ఆగస్ట్24 **మనవెలుగు**

వచ్చే నెల సెప్టెంబర్ 7వ తేదీ నుండి దేశ వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభంస నున్నాయి. తెలంగాణ రాజధాని హైదరాబా ద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగాపెద్ద ఎత్తున గణెళిష్ ఉత్సవాలు జరగనున్నాయి. ఇప్పటికే విగ్రహాల తయారీ పూర్తయి అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి . మరోవైపు వినాయక మండపాల ఏర్పాటు సైతం స్టార్ట్ అయ్యింది. వినాయక చవితికి మరో రెండు వారాల సమయం మాత్రమే ఉంటడంతో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు సంబంధిత అధికారులతో పాటు భాగ్యనగర్ గణెళిష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ గణెళిష్ ఉత్సవ సమితి ప్రతినిధులు

మిగతా 2లో

# ఆక్రమణ కూల్చివేతలకే హైడ్రా ఏర్పాటు

- పదేళ్ల కాలంలో ఆక్రమణలపై దృష్టి పెట్టాం
- ప్రజలు ఆక్రమణల కూల్చివేతలను హర్షిస్తున్నారు
- ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై డిప్యూటి సిఎం భట్టి



## వరంగల్ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

త్వరితగతిన సిద్ధం చేయండి - రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



వివరాలు

## ప్రజాస్వామ్యానికి సవాలుగా



ఇప్పటివరకు 17 వేలమంది తీవ్రవాదానికి బలి

కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి

వివరాలు 2లో

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
ఆదివారం 25 ఆగష్టు 2024

# మెడ్‌టెక్ మరో ఘనత..

## దేశీయంగా తొలిసారి మంకీపాక్స్ ఆర్టీ–పీసీఆర్ కిట్ తయారీ

విశాఖపట్నం: విశాఖలోని మెడ్‌టెక్ జోన్ ఘనత సాధించింది. దేశీయంగా తొలిసారి మంకీపాక్స్ ఆర్టీ–పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి చేసింది. ఎర్బాఎండీఎక్స్ మంకీపాక్స్ ఆర్‌టీ–పీసీఆర్ పేరుతో కిట్ రూపకల్పన చేసింది. ఈ కిట్‌కు ఐసీఎంఆర్, సీడీఎస్‌సీవో నుంచి అత్యవసర అంగీకారం లభించినట్టు సంస్థ ప్రకటించింది. రోగ్య రంగంలో మనదేశ ప్రతిభకు ఇదే తార్కాణమని సంస్థ సీఈవో జితేంద్ర శర్మ తెలిపారు.

# ఏపీ నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు ఇప్పించండి: భట్టి విక్రమార్క

ఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను వివరించి సాయం చేయాలని కోరామని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.నివారం ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "విభజన చట్టంలో పేర్కొన్న మేరకు ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు రావాల్సిన నిదులు ఇంకా రాలేదు. వెంటనే ఇప్పించే విధంగా చూడాలని కోరాం. 2014–15లో కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి.. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలకు చెందిన మొత్తం నిధులను ఆంధ్రప్రదేశ్ ఖాతాలోనే వేశారు. తెలంగాణ వాటా నిధులు తిరిగి ఇవ్వాలని కోరాం. 2019–20, 2021–22, 2022–23, 2023–24 సంవత్సరాలకు సంబంధించి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్రం కేటాయించిన నిధులు రాష్ట్రానికి రాలేదు. ఆ నిధులు కూడా వెంటనే విడుదల చేయాలని అడిగాం. వెంటనే స్పందించి పెండింగ్ అంశాలపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశాం" అని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చెప్పిన 8 అంశాలపై నిర్మలాసీతారామన్ సానుకూలంగా స్పందించారని భట్టి చెప్పారు. త్వరలోనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి పరిష్కార మార్గం చూపిస్తామని తెలిపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రికి ఈ సందర్భంగా భట్టి ధన్యవాదాలు తెలిపారు.

# దేశవ్యాప్తంగా సైబర్ నేరాలతో దోపిడీ

(మొదటి పేజి (తరువాయి)

చేసినట్లు ఆయన వెల్లడించారు. వీరంతా అక్కడ్నుంచే అమాయకులను అధిక లాభాల పేరిట మోసం చేస్తున్నట్లు సీపీ పేర్కొన్నారు. దీంతో వల పన్ని నిందితులను అరెస్టు చేసినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ 36మంది నిందితులపై సుమారు వెయ్యి కేసులు ఉన్నాయి. తెలంగాణ వ్యాప్తంగా వీరిపై సుమారు 150కేసులు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్ పరిధిలో 20కేసులు నమోదు అయ్యాయి. ఈ 20 కేసుల్లోనే వీరు సుమారు రూ.12కోట్లకు పైగా ఫ్రాడ్ చేశారు. వీరు దోచుకున్న నగదులో ఇప్పటికే రూ. 4.4 కోట్లు ఫ్రీజ్ చేశాం. ఫ్రీజ్ చేసిన డబ్బులో రూ.1.5కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చాం. వీరిని అరెస్టు చేసిన సమయంలో నిందితుల నుంచి రూ.38లక్షలు, బంగారం, ల్యాప్ ట్యాప్స్, బ్యాంక్ చెక్ బుక్స్, పాస్ బుక్స్ సీజ్ చేశాం. సెల్ కంపెనీలకు చెందిన నకిలీ స్టాంపులనూ సీజ్ చేశాం. హైదరాబాద్ నగరంలో ట్రేడింగ్ పేరిట మోసాలు చేసిన ముగ్గురిని అరెస్టు చేశాం. కనాని, నికుంజ్ సహా కిషోర్ భాయ్ అనే చా÷–టగ్గ÷డ్ అకౌంటెంట్‌ని అదుపులోకి తీసుకున్నాం. ముందుగా నిందితులు మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీ పేరుతో టెలిగ్రాంలో లింక్ సెండ్ చేస్తారు. అందులో ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ చేస్తే లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేస్తు?న్నారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిని ట్రేడింగ్ పేరుతో నమ్మించి రూ.61లక్షలు కాజేశారు. బాధితుడు డబ్బులు పంపిన అకౌంట్ ఆధారంగా దర్యాప్తు చేశాం. ఈ ముగ్గురిపై 142ఫిర్యాదులు ఔఅఖీఖలో నమోదు అయినట్లు గుర్తించాం. వీరిని అరెస్టు చేసి మొబైల్, బ్యాంక్ డెబిట్ కార్డ్స్, పాస్ బుక్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మరో కేసులో నిందితులు ఫెడ్ ఎక్స్ పేరిట మోసాలకు పాల్పడ్డారు. ఈ మోసంలో బాధితులను రకరకాలుగా బెదిరించి డబ్బులు వసూలు చేశారు. నగరానికి చెందిన వృద్ధురాలైన డాక్టర్‌ని నిందితులు మోసం చేశారు. మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేశామంటూ ఆమెకు ఫోన్ చేసి బెదిరించారు. విచారణకు రావాలని ఫేక్ ఎఫ్ఐఆర్, నకిలీ ఆర్బీఐ లెటర్, సీబీఐ లెటర్లు పంపించారు. అరెస్టు కాకుండా ఉండాలంటే అడిగినంత డబ్బు పంపాలంటూ భయపెట్టారు. దీంతో ఆమె రూ.1.6కోట్లు నిందితుల ఖాతాకు పంపారు. మోసపోయానని తెలుసుకుని ఫిర్యాదు చేశారు. జులైలో నమోదైన ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేశాం. సాగర్ ప్రజాపతి, నాథో భాయ్ అరెస్టు కాగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. వీరి నుంచి రూ.10లక్షలు, పాస్ బుక్‌లు, నకిలీ షెల్ కంపెనీల స్టాంపులు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో కేసులో ఇన్వెస్ట్మెంట్ పేరుతో కేటుగాళ్లు మోసానికి తెరతీశారు. తాము చెప్పినట్టు పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని నమ్మించి కోట్లు కాజేశారు. ముందుగా ఆరు, ఏడు సార్లు కొంత లాభాలు ఇచ్చి ఆపై పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టగానే బాధితుడిని మోసం చేశారు. ఈ కేసులో రామ్ కోటికి చెందిన వ్యాపారి నుంచి ఏకంగా రూ.2కోట్లు కొట్టేశారు. ఈ కేసులో గుజరాత్‌కు చెందిన ముగ్గురిని అరెస్ట్ చేశాం' అని తెలిపారు.

# మహిళలను గౌరవించాలని విచారణకు వచ్చా: కేటీఆర్

హైదరాబాద్: తాను యథాలాపంగా చేసిన వ్యాఖ్యల పట్ల ఇప్పటికే విచారం వ్యక్తం చేశానని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. మహిళా కమిషన్ ముందు విచారణకు హాజరైన అనంతరం ఆయన మాట్లాడారు.
కాంగ్రెస్ నేతలు కమిషన్ కార్యాలయం వద్దకు వచ్చి రాజకీయం చేశారన్నారు. భారాస మహిళా నేతలపై దాడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించాలని విచారణకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వసతి గృహాల్లో పిల్లల సమస్యలపై ప్రస్తావించినట్లు కేటీఆర్ తెలిపారు.

# నిర్దుష్ట ప్రదేశాల్లోనే గణెళిశ్ మండపాలు

(మొదటి పేజి (తరువాయి)

హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. నిర్దిష్ట ప్రదేశాల్లోనే గణెళిషుడి మండపాలు ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా చూడాలని నిర్వహకులకు సూచించారు. మండపం ఏర్పాటుతో పాటు నిమజ్జనం వేళ కోర్టు ఆదేశాలు పాటించాలని చెప్పారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జనానికి తగిన సంఖ్యలో క్రేన్లు ఏర్పాటు చేయాలని, రోడ్ల మరమ్మతు పనులు, లైట్ల ఏర్పాటు, విద్యుదాఘాత నివారణ చర్యలు చేపట్టాలని.. భారీ వాహనాలు సులువుగా వెళ్లేందుకు చెట్లు కత్తిరించడం వంటి పనులు చేపట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు.

ఇంటిమేషన్ ఫారమ్‌లను సక్రమంగా పూరించాలని ఉత్సవ సమితిలకు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పకడ్బందీ ప్రణాళికతో వినాయక ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు. భాగ్యనగర్ గణెళిష్ ఉత్సవ సమితి సభ్యులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో గణెళిష్ ఉత్సవ సమితి , ఖైరతాబాద్ గణెళిష్ సమితి ప్రతినిధులు పండుగకు సంబంధించిన గుంతలు, నిర్దిష్ట ప్రదేశాలలో తగినంత వెలుతురు ఆవశ్యకత, మండపం నిర్వాహకులకు వాహనాల లభ్యత, రాత్రి నిమజ్జన సమయంలో ఆహారం , నీటి ఏర్పాట్లు తదితర సమస్యలను లేవనెత్తారు. మెటీరియల్ , సిబ్బంది, తగిన సంఖ్యలో క్రేన్లు, రోడ్ల మరమ్మతు పనులు, లైట్ల ఏర్పాటు, విద్యుదాఘాత నివారణ చర్యలు, ఏనుగులు , ఇతర భారీ వాహనాలు , చెట్లకు అవసరమైన వనరులను కేటాయించాలని చేసిన అభ్యర్థనలకు సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు. కోర్టు ఆదేశాలను పాటించాలని నిర్వాహకులను కమిషనర్ కోరారు , ఉత్సవ సమితిలు ఇంటిమేషన్ ఫారమ్‌లను సక్రమంగా నింపాలని విజ్ఞప్తి చేశారు , గణెళిష్ ఉత్సవాలకు ఎటువంటి ఇబ్బంది లేదా అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తుందని హామీ ఇచ్చారు. ఉత్సవాల సమయంలో భక్తులకు , ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడానికి , 2024 గణెళిష్ ఉత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి వివిధ శాఖల నుండి సహకారాన్ని కోరింది.

# చెరువులోనే ఎన్ కన్వెన్షన్ నిర్మాణం

(మొదటి పేజి (తరువాయి)


నిర్మాణాలు చేశారని.. చట్ట ప్రకారమే హైడ్రా వ్యవహరించి కట్టడాలను కూల్చివేసిందని ఆయన వెల్లడించారు. కట్టడాలను క్రమబద్ధీ కరించుకునేందుకు ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం ప్రయత్నించిందని.. ఎన్ కన్వెన్షన్ రిక్వెస్ట్‌ను అధికారులు గతంలోనే తిరస్కరించారని తెలిపారు. ఎన్ కన్వెన్షన్ పైన ఇప్పటికే లోకాయుక్తతో పాటు హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. ఎన్ కన్వెన్షన్‌లో పూర్తిగా అన్ని కట్టడాలను నేలమట్టం చేశామని.. ఎన్ కన్వెన్షన్ ప్రస్తుతం జీరోగా మారిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఇదెలా ఉండగా.. తమ్మిడికుంట చెరువు ఖానామెట్ గ్రామం, మాదాపూర్‌లోని ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఆక్రమణలను జీహెచ్‌ఎంసీ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు తొలగించారని హైడ్రా ఓ ప్రకటనలో పేర్కొంది. తొలగించిన అనేక నిర్మాణాలలో ఎన్– కన్వెన్షన్ కూడా ఒకటని తెలిపింది. 2014లో హెచ్ఎండీఏ తమ్మిడికుంట సరస్సు ఎఫ్టీఎల , బఫర్ జోన్‌లకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 2016లో తుది నోటిఫికేషన్ విడుదలైంది. 2014లో ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఎన్ కన్వెన్షన్ హైకోర్టును ఆశ్రయించింది. ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు సంబంధించి చట్టబద్ధమైన పక్రియను అనుసరించాలని హైకోర్టు ఆదేశించింది. దీని ప్రకారం పిటిషనర్ ఎన్ కన్వెన్షన్ సమక్షంలో ఎఫ్టీఎల్ సర్వే నిర్వహించబడిందిఎన్– కన్వెన్షన్ పై 2017 నుండి కేసు పెండింగ్‌లో ఉంది.

ఏ కోర్టు నుండి ఎటువంటి స్టే ఉత్తర్వులు లేవని హైడ్రా తెలిపింది. ఎన్– కన్వెన్షన్ ఎఫ్టీఎల్,బఫర్ జోన్‌లలో నిర్మించిన అనధికారిక నిర్మాణాల ద్వారా సిస్టమ్స్ / ప్రాసెస్‌ను స్పష్టంగా తారుమారు చేస్తోందని..వాణిజ్య కార్యకలాపాలను కొనసాగిస్తోందని హైడ్రా పేర్కొంది. ఇప్పటివరకు జీహెచ్ఎంసీ ఎన్–కన్వెన్షన్‌కు ఎటువంటి భవన నిర్మాణ అనుమతిని ఇవ్వలేదని స్పష్టం చేసింది హైడ్రా. ఎన్ కన్వెన్షన్ బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ కింద అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించడానికి ప్రయత్నించింది, కానీ సంబంధిత అధికారులచే తిరస్కరించారని వెల్లడించింది. టాలీవుడ్ స్టార్ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత వివాదాస్పదం అవుతోంది. అది పట్టా భూమి అని, అందుకే నిర్మాణం చేపట్టినట్లు నాగార్జున చెబుతున్నారు. కోర్టులో స్టే ఉన్నా, హైడ్రా అధికారులు చట్టవిరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేశారని ఆయన ఆరోపించారు. అయితే అక్కడ భూమిని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను నిర్మించినట్లు హైడ్రా స్పష్టం చేసింది. కూల్చివేతపై కీలక ప్రకటన చేసింది. ఎఫ్‌టిల్ పరిధిలో ఒక ఎకరం 12 గుంటలు, బఫర్ జోన్‌లో 2 ఎకరాల 18 గుంటల భూమిని ఎన్ కన్వెన్షన్ ఓనర్ ఆక్రమించినట్లు హైడ్రా తెలిపింది. ఎన్ కన్వెన్షన్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా స్పందించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. తమ్మిడికుంట చెరువు, ఎఫ్‌టిఎల్, బంఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాం. ఈ రోజు కూల్చిన నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ ఒకటి. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు జరిపారు అని హైడ్రా స్పష్టం చేసింది. తుమ్మిడికుంట, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై 2014లోనే హెచ్ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేసింది.

# ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

రాయ్‌పుర్,ఆగస్టు 24: మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో శుక్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు
 2004–14 వ్యవధితో పోలిస్తే 2014–24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

# బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదం..



గుంటూరు: బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో శనివారం ప్రమాదం చోటు చేసుకుంది. సైన్స్ ల్యాబ్‌లో ఆరోతరగతి విద్యార్థులు చేసిన ప్రయోగం వికటించి విషవాయువులు విడుదలయ్యాయి.దీంతో ల్యాబ్‌లో ఉన్న 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఊపిరి ఆడకపోవడంతో పలువురు ల్యాబ్ నుంచి బయటకు పరిగెత్తారు. మరికొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో ఉపాధ్యాయులు వారిని బాపట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# ఆక్రమణ కూల్చివేతలకే హైడ్రా ఏర్పాటు

న్యూఢిల్లీ,ఆగస్ట్24 హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమర్థించారు. గత కొన్నేళ్లుగా రాజధానిలో చెరువులను, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి అక్రమ నరి÷–మాణాలు చేప్టారని అన్నారు. వీటిని కూల్చేయడం సరైందేనని అంటూ..ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై స్పందించారు.
 శనివారం మీడియాతో మాట్లాడుతూ.. .హైదరాబాద్ నగరం అంటేనే లేక్స్, రాక్స్ అని.. వీటిని కాపాడుకోవాలంటూ పర్యావరణవేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారన్నారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని చెప్పుకొచ్చారు. దీన్ని ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. బఫర్ జోన్‌లో కాదు, నేరుగా చెరువులోనే కట్టిన నిర్మాణాలను కూల్చేస్తున్నారన్నారు. సాటిలైట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత ఈ 10 ఏళ్లలో చెరువులు ఎంత మేర ఆక్రమణకు గురయ్యాయి తెలుసుకుంటున్నామని తెలిపారు. రిమోట్ సెన్సింగ్ సాటిలైట్ ఫోటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడతామన్నారు.
చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడతున్నామన్నారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# వరంగల్ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



హైదరాబాద్,ఆగస్టు 24 వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తన కార్యాలయ సమావేశ మందిరంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధి పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని విస్తృత పరచడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టాడానికి తగు మాస్టర్ ఎ÷–లాన్ సిద్ధం చేసేందుకు గతంలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని ఆయన అన్నారు. ఇప్పటి వరకు కన్‌స్టలెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు చేశారు.
సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, కుడా వైస్ చైర్మన్, కమిషనర్ అశ్విని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గౌతమ్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, కన్‌స్టలెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

# సంస్కారం కావాలంటే గాంధీభవన్‌కు రండి

### కెసిఆర్ కుటుంబం సంస్కారహీనమైంది

### కాంగ్రెస్ మహిళా ఫైనాన్స్ చైర్‌పర్సన్ శోభారాణి




హైదరాబాద్,ఆగస్ట్24: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ మహిళా ఫైనాన్స్ చైర్‌పర్సన్ శోభారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో సంస్కారం లేని కుటుంబం కేసీఆర్ కుటుంబమని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంస్కార హీనుడంటూ వ్యాఖ్యలు చేశారు. సంస్కారం కావాలంటే గాంధీ భవన్ కొస్తే తాము నేర్పిస్తామన్నారు. పదేండ్లలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసీఆర్‌దే అని అన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తే ఓర్చుకోలేకపోతున్నారని.. అందుకే మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడారని.

. దాని పర్యవసానమే ఈరోజు మహిళా కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారన్నారు. మహిళలకు గౌరవం దక్కాలంటే అది కాంగ్రెస్‌లోనే దక్కుతుందని తెలిపారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రధాని అయ్యే అవకాశం ఉన్న వదులుకున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని శోభారాణి పేర్కొన్నారు.

## హైదరాబాద్‌కు వస్తుండగా ముంబైలో కూలిన ప్రైవేటు హెలికాప్టర్.

### నలుగురికి గాయాలు



ముంబై: మహారాష్ట్రలో ప్రమాదం చోటుచేసుకుంది. పుణెలోని పౌద్ సమీపంలో శనివారం ఓ ప్రైవేటు హెలికాప్టర్ కూలిపోయింది. ముంబై నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.ప్రమాదం సమయంలో హెలికాప్టర్‌లో పైలట్, ముగ్గురు ప్రయాణికులున్నట్లు తేలింది. పైలట్‌తో సహా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.

పుణెలో కురుస్తున్న భారీ వర్షాలతో వాతావరణం అనుకూలించక హెలికాప్టర్ కూలినట్లు పూణె రూరల్ ఎస్పీ పంకజ్ దేశ్‌ముఖ్ వెల్లడించారు. గాయపడిని వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎవరి ప్రాణాలకు ప్రమాదం లేదని, అందరూ సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు.ద

## బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు అస్వస్థత



బాపట్ల: బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారు. కాఫీ పొడి, ఉప్పు, శానిటైజర్‌ను ఓ విద్యార్థిని మిశ్రమంగా చేసింది.ఆ మిశ్రమాన్ని వాసన చూసిన 20 మందికి విద్యార్థులకు అస్వస్థత గురయ్యారు. ఊపిరి ఆడకపోవడంతో పలువురు ల్యాబ్ నుంచి బయటకు పరుగులు తీశారు. ఉపాధ్యాయులు వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 108 అంబులెన్స్ లో మహిళ ప్రసవం




కామారెడ్డి, ( మన వెలుగు ) ఆగస్టు 24 : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని తక్కడ్ పల్లి గ్రామానికి చెందిన గర్భిణీ అశ్విని బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రి నుండి 108 అంబులెన్స్ లో బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో అంబులెన్స్ లో ప్రసవించింది. ఈ సందర్భంగా అంబులెన్స్ సిబ్బంది మాట్లాడుతూ.. తల్లి,బిడ్డ ఇద్దరూ సురక్షితంగా ఉన్నారని తెలిపారు. అనంతరం బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లామన్నారు. ఇందులో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ అనిల్, అంబులెన్స్ డ్రైవర్ కాశీనాథ్, అంగన్వాడి టీచర్ తదితరులు ఉన్నారు.

# ఆక్రమణల కూల్చివేత సబబే

### ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై మంత్రి జూపల్లి




న్యూఢిల్లీ,ఆగస్ట్24: హైదరాబాద్ తుమ్మిడి చెరువులో నటుడు నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా శనివారం కూల్చివేయడాన్ని మంత్రి జూపల్లి సమర్థించారు. ఆక్రమణలు చేసిన వారు ఎంతటివారైనా చర్యలు తప్పవన్నారు. శనివారం ఉదయం నుంచి ఈ నిర్మాణాన్ని హైడ్రా అధికారులు కూల్చివేసారు. ఎన్ కన్వెన్షన్‌పై గతకొంతకాలంగా పెద్దఎత్తులో ఫిర్యాదులు వస్తుండటంతో చర్యలు చేపట్టారు. అయితే, ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు.

ప్రభుత్వ ఆస్తులు ఎవరు ఆక్రమించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వ ఆస్తి అంటే ప్రజల ఆస్తి అని తెలిపారు. వ్యవస్థలు తమ పని తాము చేస్తాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల తప్పిదాలను భవిష్యత్ తరాలకు ఇవ్వకుండా సరి చేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఢిల్లీలో మంత్రి జూపల్లి పర్యటిస్తున్నారు. అనంతరం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఈరోజు ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తెలంగాణ టూరిజం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని వెల్లడించారు. టూరిజం అభివృద్ధికి తెలంగాణ అనుకూలంగా ఉందని వివరించారు. ఎకో, మెడికల్, టెంపుల్ టూరిజం అనుకూలంగా తెలంగాణ ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం టూరిజం అభివృద్ధికి కోసం చాలా నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. నిధులు కూడా కేటాయించాలని కేంద్రమంత్రిని కోరామని తెలిపారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం టూరిజంలో 9వ స్థానంలో ఉందని అన్నారు.

టూరిజంలో ఒకటో ,రెండో స్థానంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై స్టే

### హైకోర్టును ఆశ్రయించిన నటుడు నాగార్జున








హైదరాబాద్,ఆగస్ట్24టాలీవుడ్ నటుడు నాగార్జుకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత వ్యవహారంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ స్టే విధించింది. కూల్చివేతలను ఆపేయాలని హైకోర్టు శనివారం నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గండిపేట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. అక్రమ కట్టాలను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలోనే తమ్మిడి చెరువును ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారని ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వీటిని పరిశీలించిన హైడ్రా.. శనివారం ఉదయాన్నే ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నేలమట్టం చేసింది. అయితే, ఈ అంశంపై ఎన్ కన్వెన్షన్ సెంటర్ భాగస్వామ్య యజమాని అయిన అక్కినేని నాగార్జున తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పట్టా భూమిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మించామని, ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు నాగార్జున. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేపట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. 200 మంది పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి మరీ కూల్చివేశారన్నారు. 2014లో అప్పటి ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులు బిల్డింగ్‌ని కొలుస్తామని హెచ్చరించారని.. ఎఫ్‌టిఎల్‌లో బిల్డింగ్ ఉందని అప్పటి అధికారులు కూల్చేందుకు వచ్చారని గుర్తు చేశారు. అయితే, 2014లోనే హైకోర్టు ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై స్టే ఆర్డర్ ఇచ్చిందన్నారు. అప్పటికి ఇంకా ఎఫ్‌టిఎల్‌ను నోట్గి÷ చేయలేదు కాబట్టి కూల్చే ముందు నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు.

## ప్రాజెక్టులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



గద్వాల్ , ( మన వెలుగు ) ఆగస్టు 24 : జిల్లాలోని ప్రాజెక్టులను కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. శనివారం జూరాల ప్రాజెక్టుతో పాటు గుడ్డెందొడ్డి రిజర్వాయర్, గట్టు లిఫ్ట్ ఇరిగేషన్, పంప్ హౌస్ లను సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్లలో నీటి సామర్థ్యం ఎంత ఉంటుంది, నీటిని విడుదల చేయు విధానం, ఖరీఫ్ రబీ సీజన్ కు ఆయకట్టుకు నీటి విడుదల చేసే విధానం తదితర వివరాలను ఇంజనీర్లతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు జిల్లా కలెక్టర్కు వివరిస్తూ జూరాల ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 9.658 టీఎంసీలు కాగా, ప్రస్తుతం నీటి నిలువ 9.481 టీఎంసీ గలదని తెలిపారు. ఆలమట్టి నారాయణపూర్ డ్యామ్ ల నుంచి నీటి విడుదల తర్వాత , ఉన్నత స్థాయి అధికారుల అనుమతితో నీటిని కిందికి విడుదల చేయడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుతం 10 గేట్లను తెరిచి 41 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని, అలాగే పవర్ జనరేషన్ కోసం 37 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంద న్నారు. ఈ సందర్భంగా నెట్టంపాడుకు లిఫ్ట్ చేస్తున్న కెనాల్ ను కలెక్టర్ పరిశీలించారు. గూడెం దొడ్డి రిజర్వాయర్ ను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ రిజర్వాయర్ కింద 6 వేల ఎకరాలకు ఆయకట్టు ఉందని, 1.190 టిఎంసి సామర్థ్యం గల రిజర్వాయర్ ద్వారా దిగువ ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 1.190 టిఎంసిల నుండి 10 టీఎంసీల వరకు నీటి సామర్థ్యాన్ని పెంచాలనుకుంటే దాదాపుగా 300 ఎకరాల అవసరం ఉంటుందని, ఎందుకు వేల కోట్ల నిధులు అవసరం పడుతుందని ఇంజనీర్లు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా స్టేజ్ -1, స్టేజ్ -2 పంప్ హౌస్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇరిగేషన్ ఇంజనీ ర్లు ఈ ఈ రహీముద్దీన్, డ్యామ్ ఈ ఈ జుబేర్, డి ఈ ప్రవీణ్ కుమార్ ఇతర ఇరిగేషన్ అధికారులు, ఏఈ లు పాల్గొన్నారు.

## వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు



జగిత్యాల,( మన వెలుగు ) ఆగస్టు 24:తమను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్డీవో అదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ విచారణలు నిర్వహించారు. జగిత్యాల మండలం పొలాస గ్రామానికి చెందిన గుగ్గిల్ల నర్సవ్వ,జగిత్యాల పట్టణానికి చెందిన గొల్లపల్లి ప్రసాద్ గౌడ్ ,ఎండపల్లి మండలం ముంజం పల్లి గ్రామానికి చెందిన బైరం భూమమ్మ,తదితర ,వివిధ గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను, కూతుర్లను, కొడళ్లను, అల్లుళ్ళను ,విచారించారు. తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ విచారణకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు,

కోడళ్లకు, కూతుర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం,నియమావళి 2011 , సెక్షన్ 24 పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు.జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ అనే వృద్ధ తల్లిని,తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ,చంపుతనని బెదిరింపులకి గురిచేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారము ఎఫ్.ఐ.ఆర్.నెంబర్.340/2024 గత నెల 29 న క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే కోరుట్ల డివిజన్ లో ఒక కుమారునికి 6 మాసాల జైలు శిక్షకు అక్కడి ఆర్డీవో విధించిన విషయాన్ని వివరిస్తూ కౌన్సి లింగ్ నిర్వహించారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ. హెచ్చరించారు. .ఈ విచారణలో సీనియర్ సిటిజెన్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య ,సెక్షన్ సహాయకురాలు పద్మజ తదితరులున్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
ఆదివారం 25 ఆగస్టు 2024

# గిరిజన రైతుల జోలికొస్తే ఊరుకోం

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

కామారెడ్డి, ( మన వెలుగు ) ఆగస్టు 24 : జిల్లాలోని మాచారెడ్డి మండలం ఎల్లంపేట నడిమి తండాలో పోడు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పోడు రైతులకు వారు చదును చేసుకుని పంట పండించుకుంటున్న చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వయంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వామపక్షాలు ఇక్కడ ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసినం అక్కడ పోడు భూములు కబ్జాలు ఉన్నారని వారికి పట్టాలు ఇవ్వాలని మా దృష్టికి తీసుకు వచ్చారని కచ్చితంగా ఇళ్ల స్థలాలకు పట్టాలి ఇచ్చి పోడు భూములకు పట్టాలు ఇస్తామని ప్రజలతో వ్యతిరేకత మేమెం దుకు పెంచుకుంటామని స్వయంగా అసెంబ్లీ సాక్షిగా ప్రకటిం చినప్పటికీ జిల్లాలో ఉన్న ఫారెస్ట్ అధికారులు దానిని పక్కన పెట్టి రైతులపై గిరిజనులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారని విమర్శించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి



గిరిజన రైతులను ఇబ్బంది పెడుతున్న అధికారులను సస్పెం డ్ చేయాలని డిమాండ్ చేశారు. మా పోరాటం ఇక్కడున్న నాయకులకు వ్యతిరేకం కాదని. ఫారెస్ట్ అధికారు గిరిజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారని వారిని వెంటనే ఉన్నతా ధికారులు సస్పెండ్ చేసి గిరిజనులకు పోడు భూములకు, భూమి స్థలాలకు పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు . లేనిపక్షంలో మా పోరాటం ఇంతటితో ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాకాస జిల్లా అధ్యక్షులు వెంకట్ ,జిల్లా నాయకులు నరహరి, భూక్య మాన్సింగ్ ,భూక్య దశరథ్ భూక్యరవి, భూక్య బంగ్లా భూక్య పరుశురాం ,మోతిరం భారతి, బూలి, తత్తర్లు పాల్గొన్నారు.

# పెగడపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

- **నేరాల నిరోధన నేరాల చేదనే లక్ష్యంగా పనిచేయాలి**
- **డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలి**
- **సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి**
- **జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 24 : పెగడపల్లి పోలీస్ స్టేషన్ ను శనివారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తు న్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తు న్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశిం చారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరిం చాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంత రం గస్తీ నిర్వహిం చాలని సూచిం చారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యా దులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని



సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహిం చడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు పెరిగిపోయాయి వాటిపైన ప్రజ లకు అవగాహన కల్పించాలని సూచిం చారు. గంజాయి నివారణ పై ప్రత్యేక దృష్టి సారించి సరఫరా, వినియో గంపై కఠిన ంగా వ్యవహరించాలని సూచిం చారు. ఎస్పీ వెంట మల్యాల సీఐ రవి, ఎస్ఐ రవికిరణ్ మరియు సిబ్బంది ఉన్నారు.

# భోగ శ్రావణి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

జగిత్యాల, ( మన వెలుగు ) ఆగస్టు 24 : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి జన్మదిన సందర్భంగా భోగ శ్రావణ అక్క యువసేన ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి జన్మదిన సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో బోగ శ్రావణి అక్క యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తు_న్నామని అన్నారు

.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబరి కళావతి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు మామిడాల రాజగోపాల్, కాసేట్టి తిరుపతి, వడ్లూరి హరీష్,




మరియు భోగ శ్రావణి అక్క యువసేన సభ్యులు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# దొంగతానలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగల అరెస్ట్

## – 76,500 నగదు, వెండి, బంగారు అభరణలు, ఒక స్కూటీ స్వాధీనం

## – నిందితుల వివరాలను వెల్లడించిన పోలీసులు

మహబూబాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 24 : చెన్నారావు పేట మండలం తిమ్మరా యునిపహడ్ గ్రామంలో దొంగ తనం చేసిన ఇద్దరు దొంగల శనివారం అరెస్ట్ చేసి వారి నుండి 76,500 నగదు, వెండి, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ ఆదేశాల మేరకు ఎస్ఐ విజయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి కేసముద్రం రోడ్డులోని మహర్షి స్కూల్ వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా ఈదులపూసపల్లి వైపు నుండి ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వస్తుండగా వారిని ఆపి తనిఖీ చేసే క్రమంలో ఇద్దరు పారి పోవడానికి ప్రయత్నించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారిం చగా ఈ నెల 13న ఓ ఇంట్లో తాళం పగులగొట్టి దొంగతనం చేసినట్లు నిందితులు ఒప్పుకు న్నట్లు తెలిపారు .జల్సాలకు అలవాటు పడి దొంగత నాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇద్దరు నిందితులు వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామానికి చెందిన సంపంగి శేఖర్, పంజాల రాజేష్ అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 76,500 నగదు, వెండి, బంగారు ఆభరణాలను, ఒక స్కూటీని స్వాధీనం చేసుకొని నిందితు



లను రిమాండ్ కు తరలిస్తున్నట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, టౌన్ ఎస్ఐ విజయ్ కుమార్, సీసీఎస్ ఎస్ఐ లింగయ్య మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

# 200 మంది పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం




కామారెడ్డి, ( మన వెలుగు ) ఆగస్టు 24 : పట్టణంలో ఇటీవల జిల్లా వ్యాప్తంగా పదోన్నతులు పొందిన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు వి.ఎం.ఆర్,ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది ఉపాధ్యాయులకు వంగ మహేందర్ రెడ్డి శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడు తూ... ఉపాధ్యాయు వృత్తి పట్ల తన అభిమానాలను చాటు కుంటు వి.ఎం.ఆర్,ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ జిల్లాలలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై తన వంతు బాధ్యతగా 13 జిల్లాలోని పాఠశాలలో కార్యక్రమాలతో పాటు ఉపాధ్యా యుల సన్మాన కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సేవలు ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఇలాంటి సన్మాన కార్యక్రమాలు వంగ మహేందర్ రెడ్డి చేపడుతుండడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ది రామ్ రెడ్డి,గోపాల్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేయాలని రైతులు ఆందోళన





నిజామాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 24 : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో శనివారం ఉదయం టెన్షన్ వాతావరణం నెలకొంది. చలో ఆర్మూర్ కు రైతు ఐక్య వేదిక పిలుపు నిచ్చింది. షరతులు లేని రుణమాఫీ కోసం ఆర్మూర్ వేదికగా రైతులు ఆందోళనకు సిద్ధమయ్యారు. రైతులకు బీఆర్ఎస్, బీజేపీ, వామపక్ష పార్టీల నేతలు మద్దతు ప్రకటిం చారు. అయితే శాంతియుతంగా మహాధర్నా జరుపుకోవా లని ఆర్మూర్ ఏసీపీ బసవ రెడ్డి అనుమతినిచ్చారు. నేషనల్ హైవేపై ధర్నా, రాస్తారోకోలు అనుమతి లేదంటూ సీపీ కలమేశ్వర్ వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నేషనల్ హైవేపై ఆందోళనకు అనుమతి లేదని పోలీసులు చెప్పారు. రైతులు రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం వరకు ఆర్మూర్, బాల్కొండ సెగ్మెంట్లలో ఆంక్షలు ఉన్నాయని పోలీసులు సూచించారు. మహాధర్నాకు నిజామాబాద్ రూరల్, బాల్కొండ, ఆర్మూర్ నుంచి పెద్దెత్తున రైతులు తరలి వచ్చే అవకాశం ఉంది. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ఛలో ఆర్మూర్ కార్యక్రమంలో రైతులు పాల్గొనకుండా కొందరు పోలీసులు బెదిరింపులకు పాల్పడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# హైకోర్టు జడ్జిని కలిసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 24 : జిల్లా కేంద్రానికి శనివారం తెలంగాణ హైకోర్టు జడ్జి తుక్కారంను రావడంతో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టర్ సత్య ప్రసాద్ , ఎస్పీ అశోక్ కుమార్ లు జడ్జి తుక్కారంకు పుష్పగుచ్చం అందించారు.